# ఒక వనైపోతుంది బాబూ!

– నందం రామారావు

# అడల్ట్స్ ఓన్లీ!

''అన్నపూర్ణా...''

''...''

''అన్నపూర్ణా'' రెట్టింపు శృతిలో పిలిచాడు సుందరమూర్తి. ఇంచుమించు డాన్సులా ఊగిపోతున్నాడు. సమాధానంగా దగ్గరకు వచ్చింది అన్నపూర్ణ.



''ఏవిటో నస పెట్టకుండా తొందరగా తెమల్చండి'' పైటతో ముఖానికి పట్టిన చెమటని అద్దుకొంటూ అంది.

''ఏమిటోయ్ ఆ స్పీడు. యిది బాహాటంగా బల్లగుద్ది చెప్పవలసిన విషయం కాదు. అలా గదిలోకి పద. అక్కడ చెప్తాను!'' అన్నాడు విలాసిగా.

''మీకసలు బుద్ధుందా! నిన్నంతా పెళ్ళిపనులు అబ్బాయి కోడలు మనకు భయపడి పెరట్లో కబుర్లు చెప్పుకుంటున్నారు. పెళ్ళివారింకా ఇళ్ళకు వెళ్ళలేదు. ఇదా సమయం మీకు గదిలోకి పిలవడానికి.'' చిరుకోపం ప్రదర్శించింది.

సుందరరామ్మూర్తి తెలుగుసినిమాలో ముసలి హీరోలా నవ్వేడు.

''చాల్లెండి సంబడం. కాస్సేపు మీ నవ్వాపి నా చెవిలో మీరు చెప్పదలచుకుంది చెప్తారా! నవ్వుతూ నిల్చుంటారా. అసలిప్పుడు మనం సీరియస్‌గా వున్నాయి. ఇలా వేధించడం మీకేమైనా ధర్మంగా వుందా?'' ఉసూరు మాటలు చెప్తున్నట్లు కాసింత ముద్దులొలకబోస్తూ అంది అన్నపూర్ణ.

సుందరమూర్తి జావగారిపోయాడు.

''అన్నపూర్ణా! నీకు అలా చనిపోతున్నట్లుంది. అనుభవం తక్కువనోయ్. నేను గదిలోకి రమ్మని చెప్పింది ఎందుకను కున్నావ్?''


''నాకు తెలుసులెండి''

''ఏం తెలుసు!''

''కక్కుర్తి పడ్డానికి!'' నవ్వాపుకుంటూ అంది.

''అదీ ఒక పాయింటే అనుకో. అసలు పాయింటు

A కార్టూన్




కొద్దాం!''

''అబ్బబ్బ. .బ్బ..నస పెట్టవొద్దు మహాప్రభో! ఏవిట్ట?''

''ఈరోజు ముహూర్తం దివ్యంగా వుంది. అబ్బాయికీ కోడలికి ఆ ముచ్చట కూడా చెల్లించేస్తే ఒక పనయిపోతుంది. ఏమంటావ్?''

''అప్పుడే అంత అవసరం ఏమొచ్చింది. మూడురోజు లాగండి. అబ్బాయికి సిగ్గెక్కువ. పెళ్ళికొచ్చిన వారందరూ వెళ్ళిపోతే తీరిగ్గా ఈ వేడుక జరిపిద్దాం!''

''పెళ్ళి మేళం అంతా వెళ్ళిపోయిం తరువాత ఏం జరిపిస్తామే డప్పూ సన్నాయీ. అందరూ వుంటుండగా మగమహారాజులాగా జరిపిస్తే, అదో థ్రిల్.'' ఆలోచనల్లోకి వెళ్ళిపోయాడు సుందరమూర్తి.

''ఫ్లాష్ బ్యాక్‌కి వెళ్ళిపోకండి. వుండండి. వియ్యపురాలితో ఒకమాట చెప్పి, మీరన్నట్టు శోభనం కూడా జరిపిం చేస్తే ఒక పనయిపోతుంది.'' అంటూ సుందరమూర్తి సమాధానం కోసం ఎదురుచూడకుండా వెళ్ళిపోయింది అన్నపూర్ణ. దగ్గరకొచ్చిన అన్నపూర్ణ దొరక్కుండా పోయినందుకు తెగ బాధ పడిపోయాడు సుందరమూర్తి.

★★★

''ఏవండీ. అన్నయ్యగారూ వొదినగారూ ఒప్పుకున్నారండీ!'' అన్నపూర్ణ సంబరపడిపోతూ చెప్పింది.

''ఒప్పుకోకపోతే తప్పుతుందా! అబ్బాయికి కోడలికి ఈ విషయం తెలుసా!?''

''ఊ...హు!'' అడ్డంగా తలూపింది.

''ఈ విషయం తెలియ వలసింది వాళ్ళకి. బైదిబై. నువ్వు ఒక పని చేయాలి!'' అన్నాడు సాలోచనగా ఏమిటన్నట్లు కళ్ళతో ప్రశ్నించింది అన్నపూర్ణ.

''ఏం లేదోయ్! మన రాజా అసలే మెతకమనిషి. తీరా శోభనం గదిలోకి వెళ్ళాక ఒకటి చెయ్యబోయి, ఒకటి చేస్తే పరువు పోతుంది. అందుకే నేను మనవాడికి ట్రైనింగ్ ఇస్తాను. నువ్వు కోడలు పిల్లకి ట్రైనింగివ్వు''

''ఛీ ఛీ! ఇలాంటి విషయాలు పిల్లల్తో చెప్పాలంటే సిగ్గుకదండీ. అయినా ఈ కాలం పిల్లలకు మనం చెప్పాలా!''

''మన రాజా కూడా ఈ కాలం పిల్లాడే కదా. వాడ్ని పెళ్ళి పీటల మీద చూశావా! వెర్రివెంగళప్పలా గుడ్లు మిటకరిస్తూ కూర్చున్నాడు. రేపు శోభనం గదిలో...''

''రేపంటా రేవిటీ. ఈరోజే!''

''అదే. ఈరోజు శోభనం గదిలో గ్లాసుడు పాలూ గడగడా తాగేసి నిద్రపోతే?''

''అమ్మో. అందరి ముందూ చులకనైపోడూ?''

''అలాగే అమ్మాయి కూడా చీర కట్టి సింగారించుకొని, ఎంచక్కా నిద్రపోతే!''

''అమ్మాయి గడుసుదేనండీ.''

''నువ్వనుకుంటున్నావు. ఎందుకయినా మంచిది. కోడలు 'దివ్య' దగ్గర ఒక ట్రయల్ వెయ్యి. నేను మనవాడ్ని సిద్ధం చేస్తాను.''

''నాకెందుకో సిగ్గేస్తుందండీ!'' అన్నపూర్ణ సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ కోడలున్న గదిలోకి నడిచింది.

రాజా ఏదో అవసరం పడి తండ్రి దగ్గరకొచ్చాడు. కొడుకు రావడం చూసి సుందరమూర్తి ఎగిరి గంతేసినంత పనిచేశాడు.

''రారా నాన్నా!..ఇలా కూర్చో!'' అన్నాడు సుందరమూర్తి.

రాజా సుందరమూర్తి ప్రక్కనే కూర్చున్నాడు.

సుందరమూర్తి రాజా తండ్రీ కొడుకుల్లా వుండరు. మంచి ఫ్రెండ్స్‌లా వుంటారు. ఆ మాటకొస్తే సుందరమూర్తి మాటకారి. తుంటరి. రాజాకి చదువు తప్ప మరో ప్రపంచం తెలీదు. ఎం.బి.ఏ అయ్యింది. మంచి వుద్యోగం..అందుకే 'దివ్య' లాంటి అప్సరసని ఏరి కోరి కట్టబెట్టారు సుందరమూర్తికి దూరపు బంధువులు సంపన్నులు.

''ఏమనుకుంటున్నారు పెళ్ళికొచ్చిన వారంతా''

''అంతా హ్యాపీ నాన్నా!'' సంక్షిప్తంగా సమాధానం చెప్పేడు.

''నువ్వా?''

''నేను కూడా!''

''ఇదేం హ్యాపీరా. అసలైన హ్యాపీ అంతా రాత్రికుంది.''

''రాత్రికా.''

''అవును. ఈరోజు నీకు శోభనం. దివ్య లాంటి అందగత్తె, నీ జీవితంలో అర్ధాంగిగా ప్రవేశిస్తుంది. నువ్వు తెల్లార్లూ నిద్రపోకూడదు. మీరిద్దరూ ఆడుకొంటూ పాడుకొంటూ పోట్లాడుకుంటూ..ముద్దులూ మురిపాలతో తెల్లార్లూ పోటీపడాలి!''

అర్థం కానట్లు ముఖం పెట్టాడు రాజా.

అంతకంటే వివరంగా ఎలా చెప్పాలో అర్థం కాలేదు సుందరమూర్తికి. వెంటనే ఏదో గుర్తొచ్చి లేచి తన గదిలోకి వెళ్ళి బీరువా తీసి అన్నపూర్ణ చీర మడతల్లో దాచిన ఒక పుస్తకాన్ని బయటికి లాగాడు.

షాక్!

తనకు కావలసిన కామశాస్త్రం రాలేదు. పెళ్ళికైన ఖర్చులూ చిట్టా, ఆవర్జా లెక్కల వివరాల పుస్తకం అది.

''అన్నపూర్ణా!'' నెత్తిమీద పిడుగు పడ్డట్టు అరిచాడు.

ఆ పిలుపుకి ఫ్లాష్ బ్యాక్‌లో ప్రత్యక్షమయ్యింది అన్నపూర్ణ.

''ఇక్కడో పుస్తకం వుండేది ఏదీ!''

''గట్టిగా అరుస్తారెందుకూ. అదే కోడలికి ఇచ్చానండి'' అంది ప్రయత్నం మీద నవ్వాపుకొంటూ.

''నాకంటే నువ్వే స్పీడ్‌గా వున్నావే! ఒరేయ్ నాన్నా!

A జోక్స్

**ఎలా?**

**''జీన్స్ పాంటూ, టీ షర్టూ వేసుకున్నది అబ్బాయి కాదు, అమ్మాయని నీకెలా తెలిసింది''** **ఓ దొంగను అడిగాడు మరో దొంగ.**

**''జేబు ఎత్తుగా వుంటే డబ్బులున్నాయేమోనని చెయ్యిపెట్టాను అంతే'' చెప్పాడా దొంగ.**

-వి.వి. జగన్నాథరావు (విజయనగరం)

**అయితే ఏం?**

**''మీ భర్త పోయి అయిదేళ్ళయిందంటున్నారు. కానీ మీ బాబు వయసు మూడేళ్ళ అంటున్నారు. అదెలా సాధ్యం?''** **ఆశ్చర్యంగా అడిగాడు జనాభా లెక్కల అధికారి.**

**''ఇందులో ఆశ్చర్యపోవాల్సిందేముంది? ఆయన పోయారు కానీ, నేను బ్రతికే వున్నానుగా''**

-తిరుమలరాజు రఘువర్మ (దేవుపల్లి)

దివ్య దగ్గరో పుస్తకం వుంది. మీరిద్దరూ కంబైండ్ స్టడీ చేయండి. గో ఎ హెడ్. యిప్పటికే మీ ఆవిడ నీకంటే ఎక్కువ పాఠాలు నేర్చేసుకోనుంటుంది. వెళ్ళు..గో..గో..గో'' అంటూ అరిచాడు.

రాజా తప్పనిసరి పరిస్థితిలో వెళ్ళాడు. కొడుకును మురిపెంగా చూస్తూ వుండిపోయింది అన్నపూర్ణ.

''అన్నపూర్ణా!'' చెవిలో సన్నగా పిలిచాడు మూర్తి.

''ఊ!''

''ఆ బొమ్మల్ని నువ్వు చూశావా?''

''ఆ!''

''చూశావా!..ఏమనిపించింది''అన్నపూర్ణను దగ్గరకు తీసుకున్నాడు. వెచ్చగా కాలిపోతుంది.

''జ్వరంగాని వొచ్చిందేవిటోయ్. వొళ్ళు సలసల కాలిపోతోంది.''

''జ్వరం లేదు పాడు లేదు. మీ ఒళ్ళూ అలాగే వుందిగాని మిగతా పనులు చూడండి. ఎవరయినా చూస్తారు. ఇంతవయసొచ్చినా సిగ్గు..సిగ్గు.'' సన్నగా గొణుక్కుంది.

''అన్నపూర్ణా!'' ఆశగా పిలిచాడు బలంగా కౌగలించుకొని గుండెకేసి హత్తుకుంటూ.

''అబ్బ..బ్బ..వొదలండీ''

''ఊ.హూ.''

''ఏవిటా ఊహూ?''

''ముద్దిచ్చెయ్. ఒక పనయిపోతుంది.''

''ముద్దులు కాదు. గుద్దులిస్తాను.'' అంది చిరుకోపంతో.

''ఏదయినా ఒకటే! ఊ. తొందరగా..''

బలవంతంగా అన్నపూర్ణ పెదవులందుకున్నాడు. తలుపు సగం మూసి వుండటం వలన ఎవరికీ కనిపించరు. కాని ఏ సమయంలో ఎవరొస్తారో..అన్నపూర్ణకు వెన్నులోంచి వొణుకు పుట్టుకొచ్చింది. అంతే! బలవంతంగా విదిలించింది.

''ఇంతకీ శోభనం మీకా! అబ్బాయికా!'' అంది పెదవులు తుడుచుకుంటూ.

''ఛీ! ఛీ పాడు ఉడుం పట్టు పెదవి చిట్లింది. ఎవరయినా చూస్తే ఏమనుకొంటారు?'' బాధగా అడిగింది.

''ఏమనుకొంటారు నన్ను హీరో అనుకుంటారు. నిన్ను హీరోయిను అనుకుంటారు. హహ్హహ్హా!'' పాత సినిమాలో యస్వీఆర్‌లా నవ్వాడు.

''సిగ్గులేని ముఖానికి నవ్వే సింగారం'' అనేసరికి మూర్తి నోటికి తాళం పడింది.

★★★

కామశాస్త్రాన్ని కళ్ళారా చూసిన తర్వాత రాజా దివ్యలు ఒకరి ముఖం ఒకరు చూడ్డానికి సిగ్గు పడిపోయారు.

''ఎలా వున్నాయి బొమ్మలు?'' ధైర్యం చేసి అడిగేడు రాజా.

సమాధానం చెప్పాలనుకున్నా దివ్యకు గొంతులో తడారిపోయింది.

దివ్య కళ్ళు ఎర్రబారాయి.

రాజా పరిస్థితి కూడా అదే.

''దివ్యా!'' అంటూ హస్కీగా పిలిచాడు.

''ఊ!'' మత్తుగా మూల్గినట్లు అంది.

''ఒక్కసారి!'' అంటూ ఆగిపోయాడు రాజా.

''అన్నపూర్ణా!'' ఆశగా పిలిచాడు బలంగా కౌగలించుకొని గుండెకేసి హత్తుకుంటూ.
''అబ్బ..బ్బ..వొదలండీ''
''ఊ.హూ.''
''ఏవిటా ఊహూ?''
''ముద్దిచ్చెయ్. ఒక పనయిపోతుంది.''
''ముద్దులు కాదు. గుద్దులిస్తాను.'' అంది చిరుకోపంతో.
బలవంతంగా అన్నపూర్ణ పెదవులందుకున్నాడు.

దివ్య కళ్ళు విప్పారాయి. ఆశగా రాజా కళ్ళల్లోకి చూసింది.

''ఊ..ఒక్కసారి?'' ఎదురు ప్రశ్న వేసింది.

రాజా చటుక్కున దివ్య పెదవులందుకున్నాడు.

''ఊ.ఊ.ఊ..'' అంటూ విదిలించుకోడానికి ప్రయత్నించిందే కాని ప్రతిఘటించలేకపోయింది.

''అన్నట్టు మరిచిపోయాను రాజా!'' అంటూ ఎంటరయిపోయాడు సుందరమూర్తి. కొడుకు కోడలు ఒక్కటిగా కౌగిలిలో అతుక్కుపోతూ... జుంటి తేనెలు జుర్రుకుంటున్న సంఘటన చూసి..ఎంత స్పీడుగా కొడుకు గదిలోకి వచ్చాడో అంతే స్పీడుగా తిరిగి వెళ్ళిపోయాడు మూర్తి.

''మీ నాన్నగారూ!'' అంది దివ్య.

''అవును. సారీ..''అన్నాడు రాజా.

''సారీ.నాకు చెప్పారేం..మీ నాన్నగారికి చెప్పండి!''

''నాన్నగారికి మాత్రం ఎందుకు చెప్పాలి. అసలు మనల్నిలా రెచ్చగొట్టింది వాళ్ళే కదా!'' చిన్నగా అన్నాడు.

''ఏవోయ్..అన్నపూర్ణా! ఇలారా.'' తన గదిలో నుండి పిలిచాడు మూర్తి మెలికలు తిరిగిపోతూ.

''ఉదయం నుంచి చూస్తున్నాను మీకేమయ్యిందీ రోజు?''

''నా రొట్టె విరిగి తేనె తొట్టెలో పడిందోయ్!''మళ్ళీ దగ్గరికి తీసుకున్నాడు.

''వదలండి..మీరు నిలబడలేకపోతున్నారు.''

''నా సంగతి వొదిలెయ్. అబ్బాయి చూడు. ఎలా రెచ్చిపోతున్నాడో'' సంబరపడిపోతూ అన్నాడు సుందరమూర్తి.

''ఎంతయినా మీ కొడుకే కదా!'' అంది మూతి విరిచి విదిలించుకొంటూ.

''ఏవోయ్..రాత్రికి పనిలో పని. మనం మేడ మీద సెటప్ చేసేసుకుందామోయ్!''

''అంటే?''

''పనిలోపని. క్రింద కోడలూ అబ్బాయి. మేడ పైన నువ్వూ నేను. ఒక పనయిపోతుంది. హిహిహి'' సిగ్గు ప్రదర్శించాడు మూర్తి.

''ఈ చోద్యం చెప్పడానికేనా పిలిచారు. ఈరోజు నా పరువు పీకి పందిరేసేలా వున్నారు. బంధువులందరూ వెళ్ళేంతవరకూ బుద్ధిగా వుండండి. అబ్బాయి అత్తారింటికి వెళ్ళే అప్పుడు మీ ప్రతాపం చూపిద్దురు గాని!'' అంది చిన్నగా నవ్వుతూ.

''ఊహూ..ఆరు అర్వై అయినా అర్వై ఆరైనా ఈరోజు ఒకే ముహూర్తంలో రెండు శోభనాలు జరిగిపోవలసిందే!''

''ఏవండీ..మీకేవయినా పిచ్చిపట్టిందా?''మందలించింది అన్నపూర్ణ.

''నథింగ్ డూయింగ్. ఒక షైపోవల్సిందే!'' భీష్మ ప్రతిజ్ఞలాంటిది చేసేశాడు సుందరమూర్తి. పరుగులాంటి నడకతో బంధువులున్న హాల్లోకి పరుగులు తీసింది అన్నపూర్ణ.

★★★


శోభనం గది.

వున్నంతలో అందంగా అలంకరించారు.

దివ్య అందంగా అలంకరించుకుంది.

జడనిండా మల్లెపూలు గుబాళిస్తున్నాయి.

## మృగరాజు సంసార బాధ్యత



మగసింహానికి రెండే రెండు పనులంటే చాలా ఇష్టం. సోమరిగా నిద్రపోవడం, సివంగి (ఆడసింహం)తో జత కట్టటం. మగసింహానికి తృప్తిగా కడుపునిండిదంటే మరో పది రోజుల వరకూ ఏ పనినీ ముట్టుకోదు. బాగా విశ్రాంతి తీసుకుంటుంది. అది రోజులో మూడు గంటలు ఆహారాన్వేషణలో గడిపితే చాలు, రెక్కలు ముక్కలు చేసుకున్నట్టు లెక్క. జత కట్టే రుతువు వచ్చినప్పుడు సింహం, సివంగీ నాలుగు గంటల వ్యధిలో 23 సార్లు క్రీడించుకుంటాయి. సివంగి ఒకేసారి వరుసగా మూడు, నాలుగు సింహకిశోరాల్ని కంటుంది. ఆరునెలలు వచ్చేసరికి తల్లితోపాటు అవి వేటకు వెళ్ళి 'విద్యాభ్యాసం' ప్రారంభిస్తాయి. సాధారణంగా ఆడ సింహమే వేటాడుతూ వుంటుంది. తిండి విషయంలో ఆడ సింహానికే బాధ్యత ఎక్కువ. జింకల్ని, జీబ్రాల్ని అది వేటాడి తెస్తుంది. అయినా మగసింహం తిండి తినే వరకూ సివంగి ఆహారం తీసుకోదు. తల్లిసింహం వేటకు పోతే, తండ్రి సింహం గారు పిల్లల్ని కాపాడుతూ వుంటారు. పిల్లలతో ఆడుకోవడ మంటే తండ్రి సింహానికి చాలా ఇష్టం. తల్లికి ఇలాంటి సరదాలు, అల్లరి చేష్టలు గిట్టవు.

-శ్రీవాసవ్య

చందనం కలర్ పట్టుచీరతో దివ్య అందం దివ్యంగా వుంది.

పాల్గ్లాసుతో గదిలోకి వచ్చింది దివ్య.

''ఇదిగో దివ్యా! పాలూ నీళ్ళూ జాంతానై. ముందు నీ తీయని ముద్దు కావాలి!'' అంటూ చటుక్కున దివ్య పెదవులు అందుకున్నాడు. బయట నుంచి అమ్మలక్కల నవ్వులు వినిపించాయి.

చటుక్కున తిరిగి చూసింది.

కిటికీలోంచి నాలుగు జతల కళ్ళు రాజా, దివ్యలను మింగేసేలా చూస్తున్నాయి.

''కిటికీ వేసి రండి!'' అంది చెవిలో చిన్నగా.

రాజా హుందాగా లేచి కిటికీలు మూశాడు.

దివ్య రాజాకి పాల్గ్లాసు అందించింది. గడగడా తాగేసి దివ్య పెదవులందుకున్నాడు. చటుక్కున కరిచాడు.

''అబ్బ.. ఏవిటీ.. చిలిపి!''

''నీ పెదవులు అమృతంలా వున్నాయి. జున్ను ముక్కలా వున్నాయి. కొరుక్కు తినేయాలనిపిస్తుంది!''

''లైట్ ఆఫ్ చే.. సె.. య్యండి!'' చెవిలో గొణిగింది. అంతే! లైట్ ఆఫ్ అయిపోయింది.

★★★

'లక్ష్మీ నివాస నిరవధ్య గుణైక సింధో' వేంకటేశ్వర సుప్రభాతమ్ లీలగా వినిపిస్తోంది. సుందరమూర్తి అలసిపోయి ఆదమరచి నిద్రపోతున్నాడు.

అన్నపూర్ణ తలంటుకొని స్నానం చేసి బెడ్‌కాఫీ తీసుకువచ్చింది.

''ఏవండీ.. కాఫీ తీసుకొని బజారుకి వెళ్ళండి!''-అంది

సుందరమూర్తి ప్రయత్నం మీద లేవగలిగాడు. కాఫీ అందుకుని గడగడా తాగేసి.

''రామచంద్ర ప్రభూ! నా కాళ్ళూ చేతులూ నా స్వాధీనంలో లేకుండా చేసేశావోయ్!''

''చాల్లెండి సంబడం.. అబ్బాయికీ కోడలుకీ మధ్య రాత్రంతా.. ఊ.. హూ.. ఏం జరగలేదంట!''

''అదేంటి- ఏవయ్యిందీ!''

''అబ్బాయి నిద్రపోయాడంట!''

''ఎందుకనీ!'' తలగోక్కుంటుండగా.

''అవునూ! రాత్రి మీకిచ్చిన పాలు మీరు తాగారా లేదా?''

అనుమానంగా అడిగింది.

''నేను పాలు తాగడం ఏవిటే.. నేను కూల్ డ్రింక్ తాగాను.''

''మరి ఆ పాలు! కొంప మునిగిపోయిందండీ. మీ హడావుడి చూసి మీకు పాలల్లో నిద్రమాత్రలు కలిపేను. ఆ గ్లాసు కోడలుపిల్ల తీసుకెళ్ళి అబ్బాయికిచ్చినట్లుంది! రామ.. రామ.. పాపం మూటగట్టుకున్నానండీ!'' అంటూ తనను తాను తిట్టుకుంది.

''పూర్ణా! విరహం కూడా సుఖమే కాదా. ఈరోజు మరింత దివ్యమయిన ముహూర్తం వుంది. మళ్ళీ నా కాళ్ళూ చేతులూ నా స్వాధీనంలోకి వచ్చేంతవరకూ నిన్ను అల్లరి చెయ్యను. మళ్ళీ అబ్బాయినీ కోడల్ని ఒక గదిలో వుంచెయ్. 'ఒక షైనైపోతుంది బాబూ' అన్నాడు ముసి ముసి నవ్వులు రువ్వుతూ.

★



## రాహుల్ దర్శకత్వం?

'ఆషికీ' లాంటి సూపర్ హిట్ చిత్రం ద్వారా పరిచయమైన హీరో రాహుల్ రాయ్‌కి ఆ తరువాత ఇంతవరకూ చెప్పుకోతగిన ఒక్క హిట్టూ లేదు. అసలు అతని అప్పియరెన్సే టిపికల్‌గా వుంటుంది. రాహుల్ హెయిర్‌స్టయిల్ కూడా అప్పట్లో ఓ 'ఆకర్షణ' అయింది. సుమన్ రంగనాథన్‌తో రాహుల్ ప్రేమాయణం ఈమధ్య హాట్ హాట్‌గా సాగుతున్నా అతని కెరీర్ మాత్రం నత్తనడక నడుస్తోంది. అందుకేనేమో రాహుల్ తన రూటు మారుద్దామని అనుకుంటున్నాడు. ఏకంగా ఓ సినిమాకి దర్శకత్వం వహించాలనే నిర్ణయానికొచ్చేశాట్ట రాహుల్. నటుడిగా ఏమీ సాధించలేని రాహుల్ దర్శకుడిగానైనా సక్సెస్ అవుతాడేమో!